
కథలు
గంటి భానుమతి
స్వాభిమానం

# అంకితం



**కీ॥ శే॥ ఉపాధ్యాయుల భద్రాద్రి రాముడు గారు**

(సివిల్ సప్లయిస్) ఎం.ఏ., ఎల్.ఎల్.బి

**1914-1979**

అజాత శత్రువు, శాంతమూర్తి, నిగర్వి, నిరాడంబర వ్యక్తి, ఆంగ్ల సాహిత్యంలో డిగ్రీలు తీసుకున్న విద్యాధికుడు, సాహిత్య అభిమాని, అపర శ్రీరామచంద్రులు పూజ్యులు మా తండ్రిగారు కీ॥శే॥ ఉపాధ్యాయుల భద్రాద్రి రాముడు గారికి, ఈ కథానికల సుమాలు అర్పించుకోవడం నా సుకృతంగా భావిస్తున్నాను.

భానుమతి

# స్వాభిమానం

కథానికల సంపుటి

**గంటి భానుమతి**

గంటి ప్రచురణలు
హైదరాబాద్

# ***Swābhimānam***

A collection of short stories

By **Ganti Bhanumathi**

© Ganti Bhanumathi

*First Edition* : 2010

*Price* : Rs. 100/- $ 5

*For Copies* :

Vishalandhra Book House
AVK Foundation
Navodaya Book House
&
Ganti Bhanumathi

*Book Production* :
**T. Muralidhar Gowd**
9393 176 552

*Cover design*:
**Narsim**

*Typesetting* :
**K.B.T. Kondaiah**

*Published by* :
**Ganti Prachuranalu**
Flat # 205, Block - I,
May flower Park Apts.
Annapurna Colony, Mallapur
Hyderabad - 500 076
Ph: 040-2715 1439

*Printed at :*
**Karshak Art Printers**
(*Multicolour Printers & Designers*)
40-APHB, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040-2764 8261

# కథన కుతూహలంలో సెగ కారుణ్య సంవేదనే!

**'క**థలెట్టా రాయాలి?' 'ఎట్టాబడితే అట్టా' – అని మెడికో శ్యామ్ అన్నారు. ఈ మధ్య ఆయన 'శ్యామ్ యానా' అని వో కథాసంపుటి తెచ్చారు. ఎన్.ఆర్.ఐ.

భానుమతిగారి 'స్వాభిమానం' సంపుటిలోని కథల్ని చదవగానే – మెడికోశ్యామ్ అమాయకపు ప్రశ్నా, గడసరి సమాధానమూ గుర్తుకొచ్చాయి.

కారణమేమిటంటే, ఆయన అలా అన్నా, ఆయన రాసిన కథలు కాలాంతకపు కథలు! మరి భానుమతిగారి కథలేమో 'ధర్మరాజు మెత్తనిపులి' టైపులో ప్రాణాంతకపు కథలు!

అదీ ముందుమాటకి ముందు మాట!

భానుమతిగారు 'కరెంట్' టాపిక్స్‌ని కథాంశాలుగా ఎన్నుకున్న 'ఈనాటి' రచయిత్రి. ఆ కథాంశాల్లో నిజంగా 'కరెంట్' ప్రవహిస్తోంది.

'స్వాభిమానం'లో శ్యామల – పడిన బాధేదో పడినా, అమెరికా కొడుక్కీ, కోడలికీ ఆయాగా వుండలేనని తెగేసి చెప్పి విమానమెక్కేసింది ఇండియాకి. స్త్రీ చైతన్యం, అస్తిత్వ ప్రకటన, బతుకు గురించిన తత్వస్ఫురణం, అంతకు మించిన మానవీయ కోణం – అన్నీ 'నిఖార్సయిన', ఈ కథానికలో కుదురుగా కూర్చున్నై. 'వాటేగ్రేట్ స్టోరీ – మేడమ్?!' శతానేక అభివందనాలు. వృద్ధులపట్ల ఈతరంవారి నిరాదరణ అనే అరిగిపోయిన రికార్డుని తిరిగిరాసి, చక్కటి ఆనందవిషాద మోహనరాగాన్ని రీరికార్డ్ చేశారు. అదీ విశేషం! ఈ కథని ఒక్కదాన్నీ చదివితే – కథల్ని 'ఎట్టాపడితే అట్టా' రాయడం అసంభవం, అసంభవం మరియూ అసంభవం అని చదువరులే గొంతెత్తి అభినందిస్తారు. 'యుద్ధం పక్కదేశంతోనో, పొరుగునున్న శత్రువుతోనో అయితే నిస్సంకోచంగా, నిర్భయంగా చేయవచ్చు. కానీ... ఇంట్లో వాళ్లతో అయితే... ఎలా చెయ్యడం. ఆ పరిస్థితి రాకుండా మేలుకున్నాను...' అన్న మీ శ్యామల ఈనాటి అత్తలకీ కోడళ్లకీ కనువిప్పు కలిగిస్తుంది.

'బింబ ప్రతిబింబం' కథకూడా ఇలాగే రుక్మిణి అంతరంగాన్ని ఆవిష్కరిస్తూ – పిరికిగొర్రెగా వున్న ఆమెని నోరెత్తి మాట్లాడే స్థితికి తీసుకొస్తుంది. ఆ మార్పు ఆమె ఎదుగుదలలో వుంది, చైతన్య స్పృహలో వుంది. ఆమె మంచితనం బలహీనంగా భావింప బడరాదనే తిరస్కారభావనలో వుంది. అద్దంలో కొండలా – రుక్మిణి వ్యక్తిత్వం – బింబ ప్రతిబింబ న్యాయానికి – కుడి ఎడమ పార్శ్వాల్ని నిరూపిస్తూ సాఫల్యం పొందుతుంది.

ఈ సంపుటి మొత్తానికీ వన్నెనీ, వాసినీ, పరిమళాన్నీ కూరుస్తున్న కథ 'వెయ్యేళ్ల ప్రస్థానం'. తాతగారి వయసు 'అధిక మాసాల్తో లెక్కేస్తే వంద వుంటుందని అంతా అనుకుంటారు'. ఆయన ఆత్మకథని రాయమని ప్రేరేపిస్తే (సుబ్బు) ఆ పనికి పూనుకుని పూర్తిచేస్తారు. తాతగారు మంచమెక్కుతారు. ఆ గ్రంథాన్ని అచ్చులో చూసుకోవాలని ఆయన వాంఛ. అవసానదశలో వున్నాడాయన. సుబ్బు దాన్ని రాజమండ్రిలో ఒక పబ్లిషర్ వేస్తానన్నాడని తీసుకువెళ్తాడు. ఈయనా, ఇంట్లో వారూ, బయటివారూ – అందరూ పుస్తకం కోసం ఎదురు చూస్తున్నారు. ఉత్కంఠ సుబ్బు పుస్తకం తెచ్చి ఆయనకందించాడు. ఓ రెండు వేల పారితోషికం కవరూ ఇస్తాడు. తాతగారు 'మెల్లగా పుస్తకాన్ని తడిమారు. అట్టని చూపుడు వేలు, మధ్య వేలుతో రాశారు. వేళ్లు కదిలించి పేరుని స్పృశించి చదివారు. కనీ కనపడని బోసినవ్వు. కళ్లరెప్పలకింద రెండు ఆనందబాష్పాలు!' ఆ తర్వాతి క్షణాల్లో ఆయన పోయారు. అప్పుడు వాస్తవం తెలిసింది. సుబ్బు చెప్తాడు 'ఆయన కోరికని కాదనలేక, ఆశని చంపలేక, ఓ చిన్న అబద్ధంతో ఆయనకి తృప్తి కలిగించాలనుకున్నాను' అని. సుబ్బు ఇచ్చిన పుస్తకం తెల్లకాగితాల దొంతర. అట్టమాత్రమే అచ్చయింది. 'ఆన్ టాప్ ఆఫ్ దిస్' సుబ్బు తాగుడు అలవాటు మానేసి డబ్బుని సేకరించి ఇచ్చాడని తెలిసింది. 'నన్ను మార్చిన ఆయన రాసిన పుస్తకం కోసం నేనిచ్చుకున్న మూల్యం అది' అంటాడు సుబ్బు. అద్భుతమైన పాత్ర పోషణ, కథన శిల్పం – ఈ కథని ఒక 'మాస్టర్ పీస్'ని చేసినై. పుస్తకం అచ్చుకి ఎందుకు నోచుకోలేకపోయిందో కథాకథనంలో చదివి తెలుసుకోండి మరి! ఇలాంటి చాలా కథల్ని చెప్పుకుంటూపోయి, చదువరుల ఉత్సుకతకి అడ్డుకట్టవేయను.

భానుమతిగారికి సాఫ్ట్‌వేర్ పరిశ్రమ ఉత్థాన పతనాలూ, ప్రస్తుత పరిస్థితీ క్షుణ్ణంగా తెలుసు. ఆ పరిణామాలు తెస్తున్న మానవ సంబంధాల కల్లోలాలు తెలుసు. ఈ ఇతివృత్తంలోని భిన్న కోణాల్ని ఆవిష్కరిస్తూ – 'మధ్య తరగతి మందహాసం', 'ఒక అమెరికా సమస్త జీవులకు' వంటి మంచి కథలు రాశారు. అలాగే, రేప్‌కి గురయిన యువతి ఆ వాస్తవాన్ని ఎదుర్కొనీ, బహిర్గతం చేసీ, 'తోడు'ని పొందగలగటం అదే పేరుగల కథలో చిత్రించారు. విడాకులు తీసుకున్న భార్యాభర్తల్లో జ్ఞానోదయం; పునస్సమాగమం కథ – 'ప్రయాణంలో పదనిసలు'.

భానుమతిగారి కథల్లో వస్తువైవిధ్యం అనంతంగా వుంది. కారణం, ఆమెకు మానవ సంబంధాల్లోని వైరుధ్యాలూ, మానవ స్వభావంలోని వైచిత్రే, మానవ ప్రవర్తనలోని

విపర్యయాలూ – చాలా నిశితంగా తెలుసు. ఆమె కథల్లో సమాజనేపథ్యం – ఆకుచాటు పిందెలా వుంటుంది. సమాజానికీ మనిషికీ మధ్యనున్న ఘర్షణ– చాలా సున్నితంగా కథాత్మలో ప్రవేశించి ఆశ్చర్యపరుస్తుంది. ఉదాహరణకి సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ ప్రస్తుత స్థితిగతులు.

భానుమతిగారి కథల్లో స్త్రీ పురుష సంబంధాల్లోని అనుభూతి పూర్వకమైన అనిర్వచనీయత సత్యశివసుందర తాత్త్వికతతో ధ్వనిస్తుంది. దీనికి ఉదాహరణ 'సాహచర్యం' అనే కథ. ఈ కథలోని దంపతుల పాత్రల్నీ, వారి అనురాగానుబంధాన్నీ చదువుతున్నప్పుడు– ఈ రచయిత్రి మల్లాదివారినీ, శ్రీ రమణనీ గుర్తు చేస్తారు. సాంసారిక ప్రణయంలోని లౌకిక, అలౌకిక బంధాన్ని ఇలా అక్షరీకరించటం – ఒక గొప్ప 'ఎక్సలెన్స్'కి నిదర్శనం. చదువరుల్ని ఈ కథ చదివి తమ ఆనందాన్ని వీలైతే రచయిత్రితోనూ, నాతోనూ కూడా పంచుకోమని కోరుతున్నాను. ఎందుకంటే – తెలుగు కథల్లో ఇలాంటి కథని చదివే అదృష్టం ఎప్పుడోగానీ లభించదు.

భానుమతిగారి కథాశిల్పంలో – ఎత్తుగడ, కథనం, ముగింపు–దేనికదే విశిష్టంగానూ, మూడింటి ఐక్యత విలక్షణంగానూ వున్నాయి. కొన్ని కథలు నేపథ్య చిత్రణతో, వాతావరణ చిత్రణతో ప్రారంభం కాగా, కొన్ని కథలు సరాసరి సంభాషణాత్మక కథనంతో కథాంశంలోకి ప్రవేశిస్తాయి. జీవితం నిరంతర స్రోతస్విని కనుక కొన్ని బతుకు కథలు చదువరి ఊహించుకునే ముగింపుని పొందవు. ఒక సంభవం, లేదా ఒక సంఘటన, లేదా ఒక పాత్ర చర్య యొక్క continueగా సాగిపోతాయి. ఇది వాస్తవికమైన ముగింపు లక్షణం.

రచయిత్రి శైలిలో ఆలోచనాత్మకమైన వాక్యాలు కథాకథన ఫణితిలో ఒదిగి – హఠాత్తుగా పఠితల చూపుల్ని కట్టేస్తాయి. ఉదాహరణకి 'లాభంలేని పోరాటంలో మనసు అలసిపోవడం', 'ఒకే ఇంట్లో ఉన్నా ద్వీపాంతరవాసుల్లా ఉన్నారు', 'ఇంతవరకూ అనుభూతులుండేవి. అవిజ్ఞాపకాలుగా మారిపోయి, కుక్కల్లా వెంటబడుతున్నాయి'; 'మన మనసుల్ని చిత్తు కాగితాల్లా నలిపేసుకున్నాం', 'జీవితాన్ని ఎవరో బహిష్కరించి సైబీరియాలోకి విసిరేసినట్లుగా వుంది' – వంటి మెఱుపులు రచనా గుణౌన్నత్యాన్ని తెలుపుతున్నై.

భానుమతిగారి కథల్లోని పాత్రలు మనతో ఊసులాడుతూనే వుంటాయి. వారి సన్నివేశాలూ, వారి భావోద్వేగాలూ మనల్నీ, మన మననధారనీ కుదిపేస్తూనే వుంటాయి. అదీ ఆ కథల్లోని జీవశక్తి. చదివి ఆనందించమని కోరుతున్నాను.

భానుమతిగారి సాహితీ చైతన్య యాత్ర మరింత ఫలప్రదంగా, జయప్రదంగా సాగాలని ఆకాంక్షిస్తున్నాను.

అభినందనలతో,

*విహారి*

# నా మాట

**ఈ** నా నాలుగవ కథానికల సంకలనం పుస్తకరూపంలో తీసుకువచ్చే అవకాశం కలగజేసిన మహానుభావులు ఎందరో ఉన్నారు – అందరికీ వందనాలు.

ఈ కథలన్నీ కూడా 2008 మే నుంచి 2010 జనవరి వరకూ వివిధ దిన, వార, మాస పత్రికలలో అచ్చయినవి. ఆయా పత్రికల సంపాదకులకు–

ఈ పుస్తకంలో ప్రచురించుటకు ప్రభుత్వ ప్రకటన విడుదల చేసి ప్రోత్సహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖవారికి, ముఖ్యంగా కమిషనర్ శ్రీ సి. పార్థసారథి ఐ.ఎ.ఎస్.గారికి–

ముందుమాట రాయమని అడగగానే, వెంటనే తమ విలువైన అభిప్రాయాలని రాసి ఇచ్చిన ప్రముఖ రచయిత, వ్యాసరచయిత, విమర్శకులు శ్రీ విహారిగారికి–

కథానికలన్నీ కూడా పుస్తకరూపం దాల్చడానికి కారకులైన పుస్తక రూపశిల్పి శ్రీ తాళ్ళపల్లి మురళీధరగౌడుగారికి–

ముఖచిత్రాన్ని అందంగా రూపొందించిన ప్రముఖ చిత్రకారులు శ్రీ నర్సింగారికి–

అందంగా అచ్చువేసి, సకాలంలో అందించిన కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్ యాజమాన్యానికి–

టైప్ సెట్టింగ్ చేసిన శ్రీ కె.బి.టి. కొండయ్యగారికి–

కృతజ్ఞతలు

*గంటి భానుమతి*

# కథా సూచిక


1. స్వాభిమానం ------------------------------------ 09
2. వెయ్యేళ్ళ ప్రస్థానం ------------------------------- 22
3. మేష్టారుగారికి గౌరవంతో ------------------------ 32
4. గురుదక్షిణ --------------------------------------- 44
5. సాహచర్యం ---------------------------------------- 53
6. అమూల్యమైనవి ---------------------------------- 62
7. సజీవ నాదం ------------------------------------- 71
8. గులాబి పువ్వు వైద్యం ---------------------------- 79
9. బింబ ప్రతిబింబం -------------------------------- 86
10. జారుడుమెట్లు ------------------------------------ 95
11. శేష ప్రశ్నలు -------------------------------------- 107
12. తోడు --------------------------------------------- 116
13. మధ్యతరగతి మందహాసం ------------------------ 123
14. ఒక అమెరికా... సమస్త జీవులకు... ------------------ 131
15. ఆమెలో మార్పు వచ్చిందా? ----------------------- 139
16. ప్రియమైన దోపిడి ------------------------------ 147
17. నమ్మకం వెర్సస్ సైన్స్ --------------------------- 154
18. నేను - నా దేశం ------------------------------- 161
19. చివరకు మిగిలినది ----------------------------- 166
20. ప్రయాణంలో పదనిసలు -------------------------- 175
21. కంచె మేసిన చేను ------------------------------ 184
22. భూమి ఎప్పుడూ గుండ్రంగానే ఉంటుంది --------------- 193

1

# స్వాభిమానం

**కిం**ది భాగాన్ని బలంగా లాగేసి, బలవంతంగా పైకి తోసినట్లుగా ఒక్క సారిగా పైకెగిరింది విమానం.

ఎత్తయిన భవనాలు, దీపాలు మెల్ల మెల్లగా మాయమవుతున్నాయి. భూమి మొహంలోంచి న్యూయార్క్ నగరం మాయమైపోయింది.

స్వేచ్ఛగా చీకటిని, శూన్యాన్ని సర్రున నరికేస్తూ, దారిచేసుకుంటూ ప్రొఫెల్లర్ సాయంతో ప్లేన్ ముందుకి దూసుకుపోతోంది. కిటికీలోంచి బయటికి చూసింది శ్యామల. అంతా శూన్యం.

ఇది దేనికి అంతం అవుతుందో! దేనికి మొదలవుతుందో!! నిట్టూరుస్తూ బయటికి చూసింది. చీకటి, అనంతమైన చీకటి. అక్కడేం ఉండదు. ఆకర్షణలు, పాశాలు, బంధాలు, బంధనాలు ఏమీ వుండవు. అంతా ఇక్కడే. అందుకే జరిగింది మర్చిపోలేక పోతోంది. మామూలు సంగతులు మర్చిపోవచ్చు కానీ గుండెని కోసేసినవి ఎలా... మరిచిపోయేంత మతిమరుపు ఇంకా రాలేదు.

వెంటనే పక్క ఫ్లాట్‌లోని అంజమ్మ గుర్తొచ్చింది.

“పిల్లలెన్ని అవమానాలు చేసినా, వాళ్ళమీద కోపం తెచ్చుకోకూడదు. వాళ్ళు నా కన్నా చిన్నవాళ్ళు. వాళ్ళతో ధైర్యంగా పౌరుషంగా ఎలా మాట్లాడుతాను?”

అంజమ్మ అన్నదే నిజమా! కొడుకుని చూస్తే గజ గజా వణికిపోతుంది. మొగుడూ, కొడుకూ ఇద్దరూ ఆమెమీద పెత్తనం చేస్తూంటారు. వాళ్ళేం చేసినా కోపం తెచ్చుకోకూడదని అంటుంది. ఎలా! కోపం తెచ్చుకోకుండా ఎలా ఉండాలి? ఎంత పిల్లలైతే మాత్రం తల్లికి అవమానం అంటే ఏవిటో తెలీకూడదా? ఆమె మంచితనం ఎప్పుడు గుర్తిస్తారు?" ఆ మాటే అంది అంజమ్మతో.

అంజమ్మ నవ్వింది.

"తల్లి మంచితనం పిల్లలు గుర్తించాలన్న రూలేం లేదు. నా విధి నేను చేస్తాను..."

"మరి వాళ్ళ విధి... నీదంతా వెర్రి. పిల్లలు అవమానిస్తే నీ ఆత్మగౌరవానికి, ఆత్మాభిమానానికి విలువేం వుంది?"

"నీకు తెలీదు శ్యామలా! నువ్వు చాలా అదృష్టవంతురాలివి. నువ్వు స్వతంత్రురాలివి. నువ్వు నీ కొడుకు మీద ఆధారపడి లేవు. ఎప్పుడైతే, ఎక్కడైతే ఆధారపడడం ఉంటుందో, అక్కడ స్వతంత్రం ఉండదు. వ్యక్తిత్వం ఉండదు. ఆత్మగౌరవం అంటే ఏవిటో తెలీనట్లుగా ఉండాలి. నేనూ, ఆయనా వాడిమీద ఉన్నాం కాబట్టి, చిన్నా చితకా స్పర్థలు సర్దుకుపోవాల్సిందే. మొగుడితో సర్దుకున్నట్లే, కొడుకుతో కూడా సర్దుకుపోవాలి."

ప్రతీ తల్లికి, కొడుకుకి ఘర్షణ. అది లోపల ఉంటుంది. దాన్ని అధిగమించే వ్యాపకం ఉంటే పర్వాలేదు. అది లేకపోతేనే ప్రతిక్షణం లోపల సంఘర్షణ.

'అంజమ్మా! నువ్వే రైటు. ఆధారపడ్డ తల్లికి స్వతంత్రం చాలా తక్కువ' అని మనసులోనే అనుకుని కళ్ళు మూసుకుంది శ్యామల.

ఇంటి భారం, పిల్లలిద్దరి భారం అవలీలగా భుజానికి ఎత్తుకుని, బాధ్యతని విలువల శిలువగా మోసిన రోజుల్లో కూడా ధైర్యంగా ఉంది. ఏనాడూ కుంగిపోలేదు.

కొడుకు ఎమ్మెస్ చెయ్యడానికి వెళ్తే, ఇల్లు తాకట్టు పెట్టిందే కానీ భయపళ్ళేదు. 'ఎలాగా' అని అనుకోలేదు.

వేరే కులం అమ్మాయిని పెళ్ళిచేసుకుంటానంటే, మనస్ఫూర్తిగా ఆశీర్వదించింది.

పెళ్ళిలో ఆడపెళ్ళివారు తనకి, కూతురు శ్వేతకి ఏ మాత్రం మర్యాద ఇవ్వకపోయినా పోనీలే, వాళ్ళతో మనకేంటి అని కూతురికి నచ్చచెప్పి తన మనసుని సమాధాన పర్చుకుంది.

కోడలికి ఇద్దరు పిల్లలు పుట్టినప్పుడు, కూతురు శ్వేత పురుళ్ళు. అందుకని అమెరికా వెళ్ళాల్సిన అవసరం శ్యామలకి రాలేదు. కోడలు అస్మిత తల్లే వాళ్ళ దగ్గర ఉంది. ఎవరో పెద్దవాళ్ళు వాళ్ళ దగ్గరున్నారులే అని తృప్తిపడింది.

తనున్న ప్రపంచంలోంచి, సముద్రాల అవతల ఉన్న కొడుకుని అద్దంలో తలకిందులుగా చూస్తూ మురిసిపోయింది.

తమకి సూర్యుడొస్తే, మామయ్య ప్రపంచం చీకటిగా ఉంటుందని కూతురి కొడుకు ఆశ్చర్యపోతూంటే, ఓ టార్చిలైటు బత్తాయి పండుతో ప్రయోగం చేయించి, భూ భ్రమణంలో ఈ చీకటి వెలుగులు ఎంత సహజంగా వస్తాయో వాడికి వివరంగా చెప్పింది.

కానీ, ఈ రోజు పక్కా వ్యాపార ఫక్కీలో జీవితం గడిపేస్తున్న కొడుకు, చీకట్లో తడుముకుంటూ వెళ్తున్న వాడి ప్రవర్తన, జీవన భ్రమణంలో సహజమే అని మనసుని సరిపెట్టుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తోంది.

తల్లీ కొడుకుల బంధాల్లో లాభనష్టాలా? ఈ బంధంలో గుండెకి ఏ మాత్రం సంబంధం లేదా?

శ్యామల జరిగింది గుర్తు తెచ్చుకుంది.

అమెరికా రమ్మనమని రోజూ ఫోన్లు చేస్తూంటే పక్కింటి అంజమ్మకి, పైన ఉండే శేషయ్యకి చెప్పింది. శేషయ్య, శ్యామల స్వంత అన్నయ్య.

"కూతురి పెళ్ళి చేశావు, ఇద్దరి పిల్లలకి పురుళ్ళు పోశావు. ఇంక రిటైరయిపోయి కొడుకు దగ్గరికెళ్ళు. ఎన్నాళ్ళిలా ఒక్కదానివీ ఉంటావు, కొడుకు, కోడలూ, మనవలూ – అక్కడే వాళ్ళతోనే ఉండు" ఇద్దరూ అదే అన్నారు. అదే సరిఅయినదనిపించింది.

వెంటనే శేషయ్య దగ్గరుండి అన్ని పనులు పూర్తిచేయించి, విమానం ఎక్కించాడు.

అప్పుడు కూడా, సరిగ్గా ఇలాంటి విమానంలోనే, మూడు నెలల క్రితం, ఎప్పట్నించో రమ్మంటున్న కొడుకు నరసింహం ఉన్న న్యూయార్కుకి వెళ్ళింది.

కోడలు అస్మిత, మూడేళ్ళ మనవడు ప్రతీక్, ఏడాది మనవరాలు ప్రీతి చేతులు చాచి నవ్వుతూ ఆహ్వానించారు. మురిసిపోయింది.

ఓ పదిహేనురోజులు గడిచేసరికి, శ్యామల ఇంటి బాధ్యతని మెల్లిమెల్లిగా తీసేసుకుంది.అది తన కర్తవ్యంగా భావించింది.

వంట చెయ్యడం, పిల్లలని చూడడం, పార్కుకి తీసికెళ్ళడం, ప్రీతికి పాలు పట్టడం, జ్యూస్ పట్టడం, ప్రతీక్‌కి అన్నం తినిపించడం, బట్టలు మార్చడం- అన్నీ కూడా ఎంతో ఇష్టంగా, మనస్ఫూర్తిగా, ఆనందంగా చేసింది.

వాళ్ళని ఆడించింది, పాడించింది. కథలు చెప్పింది. జోల పాటలు పాడి, వాళ్ళని నిద్రపుచ్చింది. పిల్లలు బాగా దగ్గరయ్యారు. కానీ అస్మిత దగ్గరవలేదు. పోనీలే అనుకుంది.

గంటల తరబడి తల్లితో మాట్లాడుతుంది. నాతో ఓ పది నిమిషాలు కూడా గడపదేం... అని అనుకున్న క్షణాలున్నాయి. అయినా ఆమె తత్వం అంతే అని సరిపెట్టుకుంది. కూతురు కూతురే. కోడలు కోడలే అనుకుంది.

ఓ రాత్రి భోజనాలయిపోయాక, వంటిల్లు సర్దుకుంటోంది శ్యామల.

నర్సింహం తల్లి దగ్గరకొచ్చాడు.

“అస్మితకి మా ఆఫీసులోనే ఉద్యోగం దొరికింది....”

సంభ్రమంగా కొడుకుని చూసింది.

“మంచిది, ఇంతకీ ఎప్పుడు దొరికింది...”

“ఉద్యోగం వచ్చి చాలా రోజులే అయింది... కానీ...”

శ్యామల మనసు చిన్నబోయింది. ఎందుకు చెప్పలేదు. అడిగితే... చెప్పాలని రూలేం లేదు కదా! అని అంటే... మొహం ఎక్కడ పెట్టుకోవాలి.

"అస్మితకి ఉద్యోగం వచ్చింది. మేం ఇద్దరం ఉద్యోగాలకి వెళ్తాం. నువ్వు పిల్లల్ని చూడగలవా?" అంటే ఎంతో సంతోషించేది.

కానీ, శ్యామల తన భావాలని పైకి కనిపించనీయలేదు.

"ఎల్లుండి సోమవారం జాయినవ్వాలి. ఇద్దరం కలిసి వెళ్తాం. కలిసే వస్తాం. ఎప్పుడేం చెయ్యాలి? ఏ ఫోన్ నంబర్లు దేనికో అన్నీ వివరంగా, రేపాదివారంనాడు చెప్తాను."

ఈ మాటలన్నీ కోడలు చెప్తే ఎంత బావుంటుంది? కొడుకే ఎందుకు చెప్పాలి? మా మధ్య ఇంత అగాధం ఎందుకు?

"అలాగేలేరా! పిల్లల్ని, ఇంటినీ నేను జాగ్రత్తగా చూసుకుంటాను" సంతోషంగా మనస్ఫూర్తిగా అంది.

"అందుకే కదా నిన్ను రమ్మన్నది. ప్రీతి పుట్టడం, దగ్గరలోనే మంచి ఉద్యోగం దొరకక అస్మిత ఇంట్లోనే ఉండిపోయింది. ఇప్పుడు నువ్వొచ్చావు, నువ్వున్నావు పిల్లల్ని చూడ్డానికి..."

నువ్వొచ్చావు, నువ్వున్నావులోని అర్థాలు వెతకాలని అనుకోలేదు. ఇప్పుడు ఖాళీగా ఉన్నాను. పిల్లల్ని, ఇంటిని నేను చూస్తే వాళ్ళు ఉద్యోగం చేస్తారు. డివిజన్ ఆఫ్ లేబర్ అని అనుకుంది. ఇది తన ఇల్లు. వీళ్ళు తనవాళ్ళే. పరాయివాళ్ళేం కాదు కదా!

శ్యామల, కొడుకు కోడలు వెళ్ళిపోయాక ప్రతీక్‌ని బస్సెక్కించి, ప్రీతిని తయారు చేసి, వంట చేసి ఇల్లు సద్ది భోజనం అయ్యాక మనవడిని తీసుకొచ్చి వాడికి తినిపించి, కొంచెంసేపు ఇంట్లో ఆడించాక సాయంత్రం ఎదురుగా వున్న పార్కుకి తీసుకెళ్తుంది.

అలా వెళ్ళిన మొదటిరోజుల్లో... రావుగారితో శ్యామలకి పరిచయం ఏర్పడింది.

"మనవలు చిన్నగా ఉన్నప్పుడు వాళ్ళకోసం విజయవాడ నుంచి నేనూ, మా ఆవిడా వచ్చాం. మనవలు పెద్దవాళ్ళయిపోయారు. వాళ్ళకి ఇంకా మా అవసరం లేదు. ఈ లోకంతో తన అవసరం తీరి, నా భార్య పైలోకానికెళ్ళింది. ఒంటరివాడి నయిపోయాను. సాయంత్రం పార్కుకొస్తుంటాను. విజిట్ వీసా మీద వచ్చిన పెద్దవాళ్ళకి,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2376**

* * *